విడి ప్రతి రు. 50/-

ఆగస్టు 2026

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక



## నీ దేవుడైన యెహోవా నిన్ను మంచి దేశములో ప్రవేశపెట్టును. ద్వితీ 8. 7

## The LORD thy God bringeth thee into a good land.

Deuteronomy 8. 7

SPANDANA MAGAZINE

# నా వలన నీకు దీర్ఘాయువు కలుగును
# నీవు జీవించు సంవత్సరములు అధికమగును సామెతలు 9.11

## అనే వాగ్దానముతో ఈ ప్రియులందరికీ పెళ్లిరోజు, పుట్టినరోజు శుభాకాంక్షలు



సిస్టర్ భారతీదేవి
(గుంటూరు) 1వ తేదీ



డా॥ బోయిన బ్లెస్సింగ్టన్
(నెల్లూరు) 2వ తేదీ



సత్య మనస్విని
(గుంటూరు) 4వ తేదీ



జాక్లిన్ శారా
(హైదరాబాద్) 5వ తేదీ



విల్సన్ విక్టర్ & హెబ్సీబా (బెంగుళూరు)
25వ తేదీ పెళ్ళిరోజు, 9వ తేదీ విల్సన్ గారి బర్త్‌డే



శామ్ దండల
(హైదరాబాద్) 9వ తేదీ



డా॥ సగిలి రవిబాబు
(నెల్లూరు) 9వ తేదీ



ప్రహర్షి
(రేపల్లె) 10వ తేదీ



కస్తూరిబాయ్ సుదర్శి
(UK) 11వ తేదీ



దర్శి అబ్రాహాం పాల్ & ఎస్తేర్ పాల్
(గుంటూరు) 19వ తేదీ & 5వ తేదీ బర్త్‌డేస్



డి. ప్రణీత రెడ్డి
(అనంతపూర్) 12వ తేదీ



ధనరాజ్
(విజయవాడ) 15వ తేదీ



రవిబాబు
(విజయవాడ) 18వ తేదీ



ఐజక్ దండల
(సంతనూతలపాడు) 18వ తేదీ



పాస్టర్ రవికాంత్ & జానీ లావణ్య బేతపూడి
(విజయవాడ) 22వ తేదీ & 4వ తేదీ బర్త్‌డేస్



శారా అబ్రాహామ్
(కాకినాడ) 21వ తేదీ



మనోహర్ క్రెయిగ్ థియోడర్
(బెంగుళూరు) 22వ తేదీ



ప్రేమలత
(విజయవాడ) 23వ తేదీ



డా॥ మిరియాల పార్వతి
(నంధ్యాల) 27వ తేదీ



తమ్మా జస్విత
(విజయవాడ) 28వ తేదీ



షారోన్ రోజ్ & షెకీనా జాయ్
(బెంగుళూరు) 28వ తేదీ




లక్ష్మీ కళ
(విజయవాడ) 30వ తేదీ

From Grace to Grace and Glory to Glory

praising God for 50 YEARS years of His constant presence

1976 - 2026

తెలుగు ప్రజల ఆధ్యాత్మిక ఆశీర్వాదాల కోసం 50 సం. రాలుగా దేవుడు దీవిస్తోన్న మాస పత్రిక 'స్పందన'



వ్యవస్థాపకులు
కీ॥శే॥ ఆచార్య ఆరార్కే మూర్తి

సంపుటి - 50 ఆగస్టు 2026 సంచిక 8

# స్పందన

## ఆధ్యాత్మిక మాసపత్రిక



ప్రచురణకర్త
డా॥ దేవ దండల

## చందా వివరాలు

| స్వదేశంలో | విదేశాలలో |
|---|---|
| సంవత్సర చందా రు. 500/- | సంవత్సర చందా $ 30 |
| జీవిత సభ్యత్వం రు. 5000/- | జీవిత సభ్యత్వం $ 300 |
| పోషక సభ్యత్వం రు. 500/- (నెలకు) | పోషక సభ్యత్వం $ 30 (6 నెలలకు) |

## ఆన్‌లైన్‌లో కానుకలు పంపాలనుకుంటే...

అకౌంట్ పేరు (SPANDANA)

| యూనియన్ బ్యాంక్, గుణదల బ్రాంచ్, విజయవాడ. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రామవరప్పాడు, విజయవాడ. |
|---|---|
| అకౌంటు నంబరు - 015810100016691 | అకౌంటు నంబరు - 31541230212 |
| IFSC Code - UBIN0801585 | IFSC Code - SBIN0011100 |

**Scan QR Code**

మీకు **Google pay & Phone Pe** ఫెసిలిటీ ఉంటే ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి **D. Devasahayam** లేదా **SPANDANA** పేరుమీద **Ph: 73995 77999**కు మీ కానుకలు పంపవచ్చు. అవి బ్యాంకు ఎకౌంట్‌లో చేరుతాయి. అలా మీరు కానుకలు పంపేటప్పుడు మీ స్పందన కోడ్ నంబరు గాని మీ అడ్రసు గాని మీ ఫోన్ నంబరు గానీ తప్పనిసరిగా రాయగలరు.

మీ డబ్బులు అందగానే మీకు ఫోన్ చేస్తాము. ఉత్తరము, రసీదు పంపిస్తాము.

## లోపలి పేజీల్లో


పరమగీతము గ్రంథ వ్యాఖ్యానం - ఆచార్య ఆరార్కే మూర్తి 11
క్రీస్తు ప్రసాదించే స్వాతంత్ర్యము - డా॥ దేవ దండల 13
మన ప్రార్థనలకు ఫలితం - చిన్నారి స్పందన 16
Depth Worship - Acharya RRK Murthy 17
మనసులో మాట
వార్తలు వ్యాఖ్యలు
మనసులో మాట
గళ్లనుడి కట్టు



Published by **Devasahayam Dandala** Printed by **David Dandala**, on behalf of **Devasahayam Dandala**.
Printed at **Spandana Offset Printers, # 30-9-2/6, Namburi Vari St, Durga Agraharam, Vijayawada, AP 520002.**
Published from **# 51-4-12 Old ESI Hospital Road, Gunadala, Vijayawada 52004 AP,**
Editor **Devasahayam Dandala**

# కార్టూన్ స్పందన

## నీ హృదయం ఎక్కడ?

ప్రార్థన సమయంలో
దయచేసి కళ్లు మూసకుని ప్రార్థన చేయండి...


... కానీ విరాళం వేసేటప్పుడు మాత్రం కళ్లు తెరిచి
నోటు మీద ఉన్న నెంబర్ చూసి వేయండి!




'నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును!'

మత్తయి 6.21

## సింహం ప్రార్థన






# వార్తలు వ్యాఖ్యలు

## ఆధ్యాత్మికత వైపు పయనిస్తున్న GEN Z

సేకరణ:
రెవ. డా. మిరియాల పార్వతి

AI ప్రభావం ప్రపంచాన్ని పరవశింప చేస్తున్న తరుణంలో దేశానికి ఆయువు పట్టుగా వున్న జెన్ జిని ప్రభువు ఆకర్షించుకుంటున్నారా? అవుననే సమాచారమూ కనబడుతోంది.

జెన్ జెడ్‌లో మూడింట రెండు వంతల మంది ఆధ్యాత్మికంగా, మతపరంగా వున్నామని, ఒక ఉన్నత శక్తిని నమ్ముతామని, కొందరి జీవితాల్లో ఆ అతీంద్రియ శక్తి జరిగించిన ఆద్భుతాలూ వున్నాయని చెప్పుకుంటున్నారు.

ఎవరీ జెన్ జీ లేక జెన్ జెడ్ వారు అంటే... జనరేషన్స్ అంటే తరాల వారిని విభజింపగా 1996-2012 మధ్య జన్మించిన వారు. వారిని GEN Z కేటగిరిగా విభజించారు. ఎందుకు ఈ విభజన అంటే మొదట ఆదాము మొదలుకొని నేటి ఎఐ యుగం వరకు అనేక తరాలు. వారి వారి కాలంలో వున్న వనరులు, వారి ఆలోచనలు ఎలా వుంటాయి అనే బేధాన్ని యువత వ్యవహరించే తీరు మారిపోయింది.

ఉదాహరణకు గాడిదలు, గుర్రాలు, ఒంటెలు, గుఱ్ఱపు బండ్లు, లాగు బండ్ల వంటి వాటిని నుండి సైకిళ్ళు, బస్సులు, తరువాత పలువిధాలయిన టు వీలర్లు, కార్లు వాహనాలుగా వచ్చేసాయి. ఇంటర్నెట్, సెల్‌ఫోన్ ఎన్నో విధాలయిన మీడియా మాధ్యమాల తరువాత ఆర్టిఫిషియల్ ఇంటెల్‌జన్సీ అనగా ఎఐ వచ్చేసింది.

పాతకాలపు జీవనశైలి వేరు. ఇప్పటి జీవనశైలి వేరు. అయితే, తరాలు ఎన్ని మారినా సజీవమైనది దేవుని వాక్యం. దానికి అన్ని తరాల వాళ్ళు లోబడవలసిందే! అందుకే జెన్ జీ కూడా దేవునివైపు మొగ్గుచూపుతోంది.

వీరిలో అధిక సోషల్ మీడియా వాడకం వలన డిప్రెషన్, ఆందోళన, ఆత్మ న్యూనత, ఊబకాయం ఇంకా హింసవంటి వాటికి మధ్య దారి తీస్తున్నాయని అధ్యయనాలు తెలిజేస్తుండగా ఇటీవల పరిశోధనల ప్రకారం వీరిలో ఎక్కువమంది ఆధ్యాత్మిక వ్యక్తులుగా తమను తామే గుర్తించుకుంటున్నారు. యవ్వనప్రాయంలో కాడి ఎత్తుకునే దిశగా ఆలోచనలు రేగటం దేవుని కార్యమే కదా?

### కార్లో అకుటిస్



జెన్ జీ యువకుడైన ఇతని చివరి మాటలు ఓసారి గమనిద్దాం!

“అమ్మా! భయపడకు. యేసు మానవుడిగా మారినప్పటి నుండి మరణం జీవానికి మర్గంగా మారింది. మనం దాని నుండి పారిపోవనవసరం లేదు”

కేవలం 15 సం॥ల వయస్సులో లుకేమియాతో మరణించే సమయంలో అతను పలికిన మాటలివి. మొదటి మిలీనియల్ సెయింట్‌గా కెథోలిక్ చర్చి ప్రకటించేందుకు తగినట్టుగా జీవించాడు. డిజిటల్ యుగంలో కూడా పవిత్రత వికసించగలదని అతని జీవితం లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది. ఇతన్ని ‘ఇంటర్నెట్ యొక్క సంరక్షక సెయింట్’ అని ‘దేవుని ప్రభాశీలి’ అని పిలుస్తారు. తరాలు మారినా మారని దేవుడు, లోకపు ప్రతి అడ్డంకులను కూడా తనకు అనుకూలంగా మార్చుకోగలడు. దేవునికి అసాధ్యమైనది ఏదీ వుండదు కదా?



## తుఫాను తరువాత ప్రశాంతత



అత్యంత కష్టమైన పోరాటం, హింస, ప్రాణత్యాగం వంటి తుఫాను తర్వాత యువత ఆకాంక్షలను, కలలను తాను గౌరవిస్తానని, దేశ భవిష్యత్తుకు మాత్రమే కాదు, సరికొత్త భారతదేశానికి వారసులు యువతేనని భారత విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రధాన్ తన రాజీనామాను ముందు తెలియజేసారు. 10 రోజులుగా జరిగిన సంఘటనలలో తను తీవ్రంగా బాధపడి రాజీనామా చేసానని, తనకు ఇలా రాజీనామా చేసే అవకాశాన్ని ఇచ్చిన ప్రధాన మంత్రి గారికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రకటన తెలియజేసారు.

ఇందులో జెన్ జీ బిడ్డల ధైర్యం, త్యాగం వున్నాయి. కానీ ఈ విజయాన్ని ఆనుకొని మాటలు మీరక జాగ్రత్త పడాలి. ఇప్పుడు నెలకొన్న ప్రశాంతత రాబోవు మరొక ఉపద్రవానికి నాంది కాకూడదు. సమస్తం ప్రభువుకు అప్పగించి ప్రార్థనాపూర్వకంగా ఆయన సమ్మతితోనే పౌరులు ప్రవర్తించేలా ప్రార్థనలు చేద్దాం.

## న్యాయవాదులా? మాటలా?

ఈ ఏడాది ప్రారంభంలో బారా టోల్ ప్లాజా దగ్గర ఒక లాయర్ గారికి అవమానం, అన్యాయం జరిగిందని ఉత్తరప్రదేశ్ లాయర్లు చేసిన పోరాటం గుర్తుకొచ్చింది. ఈ సంఘటన గురించి తెలిసిన లాయర్లంతా ఏకమయ్యారు. మన వాడి మీద దాడి జరిగింది అది తట్టుకోలేమంటూ లేచారు. రాజకీయ పలుకుబడికి, బంధు బలగానికి అతీతంగా అంతా టోల్ ప్లాజా దగ్గర నిలబడ్డారు. పనులు ఆపించారు. అధికారుల మీద ఒత్తిడిని తెచ్చారు. టోల్ ప్లాజాను చూపించారు. ఇలాంటి ఐక్యత క్రైస్తవులలో వుంటే బావుండును. వారూ సార్వత్రిక సంఘంగా నిలవాలి అని ఆశపడ్డాం ఆ రోజుల్లో.

ఈ సీజేపి శాంతి ప్రదర్శనలో రక్షకభటులు చూపించిన అత్యాసక్తి, అద్భుతశక్తిని చూసి దు:ఖించని వారుండరేమో, అయితే, లాయర్లను అడ్డుకున్న వారిని "మీ నాన్న జాగీరా పోలీస్ స్టేషనంటే.. మమ్మల్నే ఆపుతావా" అంటూ నల్లమబ్బు ఉరిమినట్లు నల్లకోట్లు వారి మీద ఉరిమాయి. ఇదీ ఫేస్‌బుక్‌లో వైరల్ అవుతున్న సంగతి. ఐక్యత అన్నది ఎప్పటికీ, ఎవరికైనా మహాబలమే మరి.

## సౌందల సౌందర్యం

మహారాష్ట్రలోని అహల్యానగర్ జిల్లా... 'సౌందల' అనే గ్రామం దేశమంతటిలో కులరహిత ఆదర్శ గ్రామంగా నిలిచింది. 2500 మంది జనాభా




వున్న ఈ అందమైన కదంబమాలలో అన్ని కులాల వారు వుంటారు. అక్కడ అన్నింటిలో అందరికీ సమానహక్కు వుంటుంది. 'మా కులం మానవత్వం' అన్నది వారి నినాదం.

ఉత్తుత్తినే కేకలు వేయడం కాదు. కోర్టులో పోరాడి, పోరాడి ఎట్టకేలకు కులరహిత సర్టిఫికెట్లు అధికారికంగా పొందుకుంటున్నారు మన దేశ పౌరులు. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల స్కూళ్ళలో కులప్రస్తావన లేని విద్యా వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ఇది దేశమంతటా జరగాలి.

అన్నటు సౌందల గ్రామ సర్పంచ్ శరత్ ఆర్గాడే నాయకత్వంలో ఊరి జనమంతా మా కులం మానవత్వం అనే మోటోతో ఇది సాధించారు. వినడానికే ఇంత బావుంటే అక్కడ జీవించే ప్రజలు ఇంకెంత ధన్యులో కదా?



## అస్సాంలో వరద

అస్సాంలో వరద బీభత్సవానికి బీదలు బాధలు అనుభవిస్తున్నారు. నిలువ నీడలేక మునికిపోయిన పాకల మీదనే భయంగా కూర్చుని సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రకృతి ప్రకోపించినప్పుడు, అది విలయ తాండవం చేసినప్పుడు, కులాలతో మతాలతో పని లేదు. భీకరమైన వరద ఉధృతిలో అస్సాం ప్రజలు పడుతున్న బాధలు అనేక విధాలుగా వీడియోలు మనకు సోషల్ మీడియాలో వైరల్ అవున్నాయి.

ప్రభువు మనలను సురక్షితంగా ఉంచినందుకు ఆయనకు స్తోత్రాలు, వందనాలు చెల్లిస్తూ... నష్టపోయిన పశు సంపద, గృహ సంపద, ప్రాణ సంపద, పంటల నష్టము... వీటన్నిటిని బట్టి, వాటన్నిటిలో నుంచి కూడా అస్సాం ప్రజలు త్వరగా కోలుకునేలా ప్రభువు సహాయం చేయాలని ప్రార్థన చేద్దాం. వీలైతే చేయగల సహాయాన్ని వారికి అందజేయడం మానవత్వ పరిమళమే అవుతుంది. మరి ఆపన్నుల కోసం గుప్పిలి విప్పే హృదయం కోరుకుందాం!










# మనసులో మాట



## సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును

మన ప్రభువైన యేసుక్రీస్తు శ్రేష్ఠమైన నామములో మీ అందరికీ ఆగస్టు మాసపు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

1947 ఆగస్టు 15న మన దేశానికి లభించిన భౌతిక స్వేచ్ఛ ఎంతోమంది త్యాగధనుల ఫలం. అయితే, ఒక విశ్వాసిగా పాపపు బానిసత్వం, భయం, ఆందోళనల నుండి క్రీస్తు సిలువ త్యాగం ద్వారా మనకు లభించిన 'ఆత్మీయ స్వాతంత్ర్యం' (యోహాను 8:36) అత్యంత శ్రేష్ఠమైనది, నిత్యమైనది.

### ఎంతో ఆశీర్వాదకరం

గత కాలమంతటిలో దేవుడు చూపిన ఉచితమైన కృపను, ఆయన మనకు అందించిన భద్రతను గుర్తుచేసుకుంటూ హృదయపూర్వకంగా ఆయనను స్తుతించడం విశ్వాసి జీవితంలో ఎంతో ఆశీర్వాదకరం. ***'ఆయన తన రెక్కల తో నిన్ను కప్పును, ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును'*** (కీర్తనలు 91:4) అన్న దేవుని వాగ్దానం ప్రకారం ఆయన మనల్ని కంటికి రెప్పలా కాపాడారు.

మన కన్నీళ్లు, వేదనలు ఆయనకు తెలుసని, ఆయన తగిన కాలంలో గొప్ప జవాబు ఇస్తాడనే నమ్మకంతో, **ఆయన బలిష్ఠమైన హస్తముల కింద మనలను మనం తగ్గించుకుని** (1 పేతురు 5:6) **విశ్వాసంలో ముందుకు సాగడం ఎంతో అవసరం.**

### పాపపు బానిసత్వం

దేశ స్వాతంత్ర్యం కోసం మన నాయకులు ఎంతో త్యాగం చేసినట్లే, మానవాళిని పాపపు బానిసత్వం నుండి విడిపించడానికి మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై తన ప్రాణాన్ని అత్యున్నత త్యాగంగా అర్పించారు. లోకంలో ఎంతోమంది భౌతికంగా స్వేచ్ఛగా అనుభవిస్తున్నప్పటికీ... అంతరంగంలో పాపం, భయం, వ్యసనాలు, ఆందోళన అనే అదృశ్య సంకెళ్లతో బంధించబడి ఉన్నారు. కానీ, దేవుని వాక్యం మనకు అద్భుతమైన నిరీక్షణను ఇస్తోంది: ***'కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసినయెడల మీరు నిశ్చయముగా స్వతంత్రులై యుందురు.'*** – యోహాను 8:36

క్రీస్తు మనకు అనుగ్రహించిన ఈ ఆత్మీయ స్వాతంత్ర్యం నిత్యమైనది. ఆయన మనల్ని పాపపు కాడి క్రింద నుండి విడిపించి, దేవుని పిల్లలుగా జీవించే భాగ్యాన్ని అనుగ్రహించారు (గలతీయులకు 5:1).

### కాపాడిన దేవుని కృప – పరిచర్యల నివేదిక

**1. లిటిల్ ఏంజెల్ హోమ్:** అనాథలు, పేద పిల్లలకు వాక్యానుసారమైన పునాది వేస్తూ, యోసేపువలె పరిశుద్ధంగా పెంచడంతో పాటు వారి ఆహార, వస్త్ర, విద్యా అవసరతలను తీరుస్తున్నాము.

**2. స్లమ్ & వీధి పరిచర్య:** రోడ్ల మీద, మురికివాడల్లో నివసించే ఆకలిగొన్న వారికి శ్రేష్టమైన ఆహారాన్ని, దేవుని వాక్యాన్ని అందిస్తూ క్రీస్తు ప్రేమను పంచుతున్నాము (మత్తయి 25:40).



ఫైల్ ఫోటోస్









## 3. మందిర నిర్మాణాలు:

**ఈస్ట్ గోదావరి ఏజెన్సీ:** పాస్టర్ ప్రతాప్ గారి మందిర నిర్మాణం దాదాపు పూర్తయింది. పరమపదించిన సోదరుడు సామ్యూల్ జ్ఞాపకార్థం సహోదరి మరియమ్మ గారు దీనికి సహకరించారు. త్వరలోనే మందిర ప్రతిష్టాపన, పేదలకు, వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ జరగనుంది.

**ఒరిస్సా:** హైదరాబాద్‌కి చెందిన ఒక ప్రియమైన కుటుంబ సహకారంతో మరో మందిర నిర్మాణం వేగంగా జరుగుతోంది.









## 4. విజన్ & ప్రార్థనా అవసరతలు:

**ఒడిశా సువార్త సేవ:** గత ఏడాది మనం నిర్మించిన 4 ప్రార్థన మందిరాల ద్వారా ఆ ప్రాంత ప్రజలు ఆత్మీయ విడుదల వైపు అడుగులు వేస్తున్నారు. ఈ ఏడాది కూడా మరిన్ని ప్రార్థన మందిరాల నిర్మాణం కోసం మీ ప్రార్థనలను కోరుతున్నాము.

**విజయవాడ పరిచర్య భవనం:** విజయవాడలో ప్రార్థన మందిరం, పత్రికా కార్యాలయం, మరియు యౌవనస్థుల నివాసానికి అనువుగా 9 సెంట్ల స్థలం (రూ. 80 లక్షలు) లభించాలని విశ్వాసంతో కనిపెడుతున్నాము. దేవుడు ద్వారాలు తెరచులాగున ఈ ప్రత్యేక అవసరతను మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోండి.

దేవునికి సమస్త మహిమ, ఘనత, ప్రభావములు కలుగును గాక! హల్లెలూయా!



1976 నవంబర్‌లో దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారిచే ప్రారంభించబడిన 'స్పందన' పత్రిక పరిచర్య ఈ 2026 నవంబర్ నాటికి '50 సంవత్సరాలు' పూర్తి చేసుకుంటోంది. అనేక ఆటుపోట్లు ఎదురైనప్పటికీ, ప్రభువు తన 'రెక్కల నీడన' మనల్ని నమ్మకంగా కాపాడారు. ఈ ప్రయాణంలో స్పందన పరిచర్యను కాపాడి, నడిపించి, వేలాది మందికి ఆత్మీయ ఆదరణగా ఉంచినందుకు దేవుని కృపను బట్టి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము. స్పందన స్వర్ణోత్సవాలను బట్టి ప్రభువైన

**స్పందన స్వర్ణోత్సవాలు & విజయవాడ మహాసభల కోసం ప్రార్థన**

మహిమ, ఘనత, స్తోత్రములకు అర్హుడవైన మా పరలోకపు తండ్రీ,

గత 50 సంవత్సరాలుగా స్పందన పరిచర్యను, ఆధ్యాత్మిక మాసపత్రికను మీ రెక్కల నీడలో భద్రపరిచి, నమ్మదగిన దేవుడిగా నడిపించినందుకు మీ దివ్యమైన నామానికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాము.




యేసుక్రీస్తు నామములో పాఠకులైన మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు!

**ప్రత్యేక ఆహ్వానం**

2026 నవంబర్ 12న విజయవాడలోలి జరగబోయే **'స్పందన స్వర్ణోత్సవ మహోత్సవం'** కొరకు ఇప్పటినుండే ప్రార్థించి, సిద్ధపడాల్సిందిగా కోరుతున్నాము. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ దైవజనులు ఈ సభలలో వాక్య పరిచర్య చేయనున్నారు.


ఈ కార్యక్రమం దేవుని నామానికి ఎంతో మహిమకరంగా, అనేకమందికి ఆత్మీయ ఆశీర్వాదకరంగా జరిగేలా మీ ప్రార్థనలు కోరుచున్నాము.

**ముగింపు సందేశం**


మన దేశ శ్రేయస్సు, నాయకుల కొరకు ప్రార్థించడం మన ఆధ్యాత్మిక బాధ్యత. "ప్రభువు యొక్క ఆత్మ యెక్కడ నుండునో అక్కడ స్వాతంత్ర్యము నుండును" (2 కొరింథీయులకు 3:17). ఈ మాసంలో దేవుని ఆత్మ మీ కుటుంబాలకు పరిపూర్ణ శాంతిని, స్వాతంత్ర్యాన్ని ప్రసాదించును గాక! మీ అందరికీ మరొకసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

క్రీస్తు సేవలో
మీ ప్రియ సోదరుడు
డా॥ దేవ దండల

# పరమగీతము గ్రంథ వ్యాఖ్యానము



ఆచార్య ఆరార్కే



ధ్యానాంశం: 7వ అధ్యాయం

కృపాసత్య సంపూర్ణుడైన క్రీస్తు నామములో పాఠకులైన మీ అందరికి శుభం! మన పాఠం 7వ అధ్యాయం.

దేవుని బిడ్డలారా, పరమగీతాన్ని ఆధ్యాత్మిక దృక్పధంతో చూడాలి. ఆ విధంగా అర్థం చేసుకోవాలి. కాపరి షూలమ్మీతిని, షూలమ్మీతి కాపరిని వర్ణిస్తున్నప్పుడు ప్రతి అవయవాన్ని పేర్కొనడం జరిగింది. విశేషం ఏమిటంటే...? యేసు శరీరంలో మనమందరమూ అవయవములం. ఈ గేయకావ్యం ఒక భాషాలంకార రీతిలో దేవునికి, విశ్వాసులకు మధ్య ఉన్న ప్రేమను చిత్రిస్తున్నది. ఈ పాటలో సాదృశ్య రూపంలో ఆత్మ సంబంధమైన అనేక అంతరార్థాలు వున్నాయి. రారాజైన యేసుక్రీస్తుకు సంఘానికి మధ్య ఉన్న ప్రేమను ఈ గ్రంథములోని సంభాషణలు వివరిస్తున్నాయి. ఈ గ్రంథము క్రీస్తు ప్రేమను ప్రకటిస్తున్నది గనుక ఇది పరమగీతం.

వైవాహిక ప్రేమను వివరించే వాక్యభాగాలు బైబిలులో ఎన్నో వున్నాయి. 45వ కీర్తన చక్కని ఉదాహరణ. ఒక దివ్యమైన సంగతితో నా హృదయం ఉప్పొంగిపోతుంది. నీవు అతిసుందరుడవు. నీ పెదవులపై దయారసం ఒలుకుతుంది. తేజస్సు, ప్రభావము, సత్యము, నీతి గలవాడవై వాహనమెక్కి రా! నీ బాణములు వాడియైనవి. నీ సింహాసనం, రాజదండం, ఆనంద తైలాభిషేకం, గోపరసం, అగరు, లవంగపట్ట, తంతి వాద్యాల సందడి... రాణి ఓఫీరు అపరంజితో అలంకరించుకున్నది. చెలికత్తెలు, కన్యకలు ఉత్సాహ సంతోషాలతో వస్తున్నారు. ఇది ప్రేమగీతం. పరమగీతములో కూడా ఇలాంటి భావాలే ధ్యూతకమవుతాయి.



రోమా 7.4 వచనం ఏమంటుంది? – నా సహోదరులారా, మనం దేవుని కొరకు ఫలములు ఫలించునట్లు మృతులలోనుండి లేపబడిన క్రీస్తు అను వేరొకణ్ణి చేరడానికి మీరు వచ్చారు. క్రీస్తే మన ఆధ్యాత్మిక భర్త, కర్త!

2 కొరింథీ 11.2 – పౌలన్నాడు, దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగియున్నాను. ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి అనగా క్రీస్తుకు సమర్పించాలని మిమ్ములను ప్రధానం చేసాను. గమనించాలి, ఈ వాక్యభాగాలన్నిటిలో షూలమ్మీతి సాక్ష్యమే పరోక్షంగా ధ్వనిస్తోంది. ఇశ్రాయేలు జాతికి భర్తగా క్రీస్తుని సంఘానికి వరుడుగా వర్ణించే వాక్యభాగాలలో పరమగీతం ఒకటి అని గ్రహించాలి. అయితే ఒక్క మాట ఈ గ్రంథం మానవ భాషలో ప్రేమను వ్యక్తీకరిస్తుంది. ఇలాంటి ఉదాత్తమైన ప్రేమ దేవుని ప్రజలకు, క్రీస్తుకు మధ్య ప్రవర్తిల్లాలని దేవుని చిత్తం! లేఖనములలో సత్యాలు

భౌతికంగా, ఆధ్యాత్మికంగా రెండు అర్థాలు ఇస్తాయి. అక్షరార్థమైన సత్యాన్ని ఆధ్యాత్మికమైన అర్థంతో సంబంధపరచుకోవాలి. అంతరార్థాన్ని పరిశోధించి అన్వయించుకోవాలి. భౌతిక సత్యాలు ఆధ్యాత్మిక సత్యాలకు సూచనలు, నీడలు.

గలతీ పత్రికలో పౌలు శారా, హాగరు అనే ఇద్దరు స్త్రీలను పేర్కొని ఆధ్యాత్మిక సత్యాన్ని ప్రభోధించాడు. ఇశ్రాయేలీయులను ప్రశ్నిస్తూ... శారానా? హాగరా? మీ తల్లి ఎవరని అడిగాడు. తండ్రి ఎవరు? అని అడగలేదు. అలా అడిగితే వారు వీరు అబ్రాహామే మా తండ్రి అంటారు. శారా స్వతంత్రురాలు. మనం స్వతంత్రురాలి కుమారులం అనే సత్యాన్ని చరిత్రలో నుండి తీసి వారికి చూపాడు పౌలు. మరోమాట పరమగీతములోని పాత్రలు వాస్తవైనవి. సొలొమోను రాజు, షూలమ్మీతి, ఆమె మనసారా ప్రేమించిన కాపరి వీరందరూ వాస్తవిక వ్యక్తులే! కాల్పనిక పాత్రలు కారు. అయినా, ఈ గ్రంథ సారాంశం పరలోక సంబంధమైన ప్రేమను గురించి బోధించే సాదృశ్య రూపకం.

2 తిమోతి 3.16, 17 - పౌలు అంటున్నాడు, దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి వుండేటట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉదేశించడానికి, ఖండించడానికి, దిద్దడానికి, నీతియందు శిక్ష చేయడానికి ప్రయోజకరమై యున్నది.


ప్రియమైన దేవుని బిడ్డ! ఈ అధ్యాయంలో సమ్మిళిత ద్రాక్షారసం, గోధుమ రాశి అనే రెండు పదార్థాలకు షూలమ్మీతి శరీర సౌష్ఠవాన్ని పోల్చి చెప్పడం జరిగింది. ఆహారం, పానీయంలాగా ఆమె పొందు ప్రియునికి తృప్తి కలిగిస్తుందని భావం వ్యక్తమవుతుంది. ఆయన దృష్టిలో ఆమె సౌశీల్యం నిష్కళంకమని చూపడానికి కొన్ని పోలికలు చూపబడ్డాయి. హెష్బోను పట్టణానికి ఇరువైపులా ఉన్న రెండు చెరువులకు ఆమె రెండు కన్నులు పోల్చబడినవి. లెబానోను శిఖరం ఆమె నాసిక. కర్మేలు పర్వతం ఆమె శిరస్సు. "నా ప్రియురాలా!" అంటూ ప్రేమకు పర్యాయపదంగా ఆమెను పేర్కొంటున్నాడు. అతడు నాయందు ఆశాబద్ధుడు అన్నది షూలమ్మీతి.

8వ వచనంలో... నీ శ్వాస వాసన జల్దరు ఫల సువాసనవలె ఉన్నది. ఇక్కడ శ్వాస పరిశుద్ధాత్మను సూచిస్తున్నది. 11 వ వచనంలో ప్రేమపూర్వకమైన ఆమె ఆహ్వానం కనబడుతుంది. "ప్రియుడా! మనం పల్లెలకు పోదాము రా, గ్రామసీమల్లో నివసిద్దాము. వెళ్ళిపోదాము రా అని ఆమె తన ప్రియుణ్ణి పిలుస్తోంది. గ్రామసీమలో వసంత శోభ. అది మధుమాస వేళ. పెందలకడనే లేచి వెళ్ళి అందమైన ప్రాకృతిక దృశ్యాలు చూస్తూ విహరిద్దాము రా!" ద్రాక్షావల్లులు, దానిమ్మ చెట్లు, పుత్రదాత ఫలములు, శ్రేష్టఫల సముదాయం అలాంటి అందాల పరిసరాల్లో ఆనందంగా తన ప్రియునితో ఆమె విహరించగోరుతున్నది. తన ప్రియునికి షూలమ్మీతి ఏవేవో ప్రేమకానుకలు ఇస్తానంటుంది.

ప్రియులారా, నీవు ప్రభువుకు ఏమి కానుక ఇవ్వదలిచావు? రోమా పత్రిక 12. 1, 2 వచనాలలో నీ శరీరమును సజీవ యాగముగా ఆయనకు సమర్పించుకోవడం శ్రేష్ఠమైన ప్రేమ కానుక.

పరమగీతం 7వ అధ్యాయం 1 నుండి 5వ వచనం వరకు అతడు ఆమెను మెచ్చుకున్నాడు. భార్యాభర్తల మధ్య ప్రణయ సంభాషణ. ఈ వర్ణనలో కవిత ఎక్కువ. 6 నుండి 13వ వచనం వరకు అతడు ఆమెను కోరుతున్నాడు. యేసు ప్రభువు నిన్ను, నన్ను కావాలని కోరుతున్నాడు. సంఘమునకు శిరస్సైన యేసు గుణాతిశయములను గుర్తించండి. తన నామమును బట్టి నీతి మార్గములలో ఆయన మనలను నడిపిస్తాడు. ఆయన త్యాగం ఎంతో గొప్పది! తన వధువైన సంఘం కోసం తన మహిమను సైతం వదిలి వచ్చాడు. తన గొర్రెల కోసం ప్రాణం పెట్టిన కాపరి! ఈయనే మన ప్రియుడు, మన స్నేహితుడు. ఆయన మన సహవాసాన్ని కోరుతున్నాడు. ఆయన మాట వినాలి, ఆయనకు లోబడాలి, విధేయులమవుదాము. సహనం, నిరాడంబరము, మర్యాద, మన్నన, సానుభూతి, దయ, పరోపకారం, ప్రశాంత చిత్తం, విశాల హృదయం... ఇవన్నీ ప్రేమ మార్గంలోనివే!

ప్రతి విశ్వాసికి యేసు ప్రభువు ప్రేమ పరీక్ష పెడతాడు. "నీవు నన్ను ప్రేమిస్తున్నావా?" అని ప్రభువు నిన్ను అడుగుతున్నాడు. "యేసూ, నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఎందుకనగా నీవే మొదట నన్ను ప్రేమించావు, నా కొరకై సిలువ మీద చనిపోయావు, నా కొరకే తిరిగి లేచావు, నా కోసమే తిరిగి రాబోతున్నావు" అని చెప్పగలవా?




అది 1930 జనవరి 26న తీసుకోబడిన 'పూర్ణ స్వరాజ్' (సంపూర్ణ స్వాతంత్ర్య) ప్రతిజ్ఞ.

భారత స్వాతంత్ర్య పోరాటం (1930) రావి నది ఒడ్డున లాహోర్లో జవహర్లాల్ నెహ్రూ అధ్యక్షతన కాంగ్రెస్ 'పూర్ణ స్వరాజ్' జెండాను ఎగురవేసింది. పరాయి పాలనను అంతం చేయడమే తమ ఏకైక లక్ష్యమని భారతీయులు ప్రతిజ్ఞ చేశారు. అహింసాయుత తిరుగుబాటుకు గాంధీజీ పిలుపునిచ్చిన 'దండి ఉప్పు సత్యాగ్రహం' ద్వారా సామాన్య ప్రజలు సైతం బ్రిటీష్ చట్టాలను ఉల్లంఘించి, తమ స్వేచ్ఛను తామే ప్రకటించుకున్నారు.

**ఈ సంఘటన నుండి మనం గ్రహించే పాఠం**

**1. స్వాతంత్ర్యం ఒక సంకల్పం:**

1930లో భారతదేశానికి స్వాతంత్ర్యం అనేది ఆకస్మికంగా వచ్చింది కాదు. అది ముందుగా ప్రజల హృదయాల్లో, ఆలోచనల్లో రూపుదిద్దుకున్న ఒక నిశ్చయమైన సంకల్పం.

**2. త్యాగంతో కూడిన విడుదల:**

స్వాతంత్ర్యానికి ప్రాణాలు అర్పించిన వీరుల్లు అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వేలాది మంది త్యాగాలు, వారి రక్తం ద్వారానే 1947 ఆగస్టు 15న నిజమైన స్వేచ్ఛ సిద్ధించింది.

**3. ఆధ్యాత్మిక అన్వయం:**

భూమిపై దేశాలు భౌతిక బానిసత్వం నుండి విడుదల పొందడానికి ఎలాగైతే ఒక ధైర్యంతో కూడిన ప్రకటన, త్యాగం అవసరమయ్యాయో... క్రీస్తు సిలువపై చేసిన త్యాగం ద్వారా మానవాళికి ఆధ్యాత్మిక పాప బానిసత్వం నుండి శాశ్వత స్వాతంత్ర్య ప్రకటన లభించింది.

ఒకప్పుడు బంధించబడిన ప్రజలు ఇకపై స్వతంత్రులుగా ఉంటారని చాటి చెప్పడమే నిజమైన స్వాతంత్ర్య ప్రకటన. అయితే స్వాతంత్ర్యం ఎప్పుడూ వెల చెల్లించకుండా రాదు. మనం జరుపుకునే స్వాతంత్ర్యం ధైర్యం, త్యాగం, రక్తంతో కొనబడింది. భావి తరాలు ఏకచ్ఛత్రాధిపత్యం లేకుండా జీవించగలిగేలా నాటి స్త్రీలు, పురుషులు తమ సమస్తాన్ని పణంగా పెట్టారు.

లౌకిక స్వాతంత్ర్యం ఎంతో విలువైంది. పరంతు వాక్యం మనకు అంతకంటే గొప్ప స్వాతంత్ర్యం గురించి చెబుతోంది అది తుపాకులు లేదా సైన్యాల ద్వారా సాధించినది కాదు, ఒక కొండపై ఉన్న సిలువ ద్వారా లభించినది. అది ఒక రాజు లేదా సామ్రాజ్యం నుండి లభించినది కాదు; పాపం, మరణం, చీకటి శక్తుల నుండి లభించిన విడుదల.

**పాపం అనేది ఒక నిరంకుశ పాలకుడు. అది బానిసగా చేస్తుంది, శాసిస్తుంది చివరికి నాశనం చేస్తుంది. కానీ యేసు మన స్వాతంత్ర్యం కోసం బేరసారాలు చేయలేదు. ఆయన తన రక్తంతో దానిని కొనుగోలు చేశారు.**

స్వాతంత్ర్యం అనేది ఎప్పుడూ స్వార్థ పూరితమైనది కాదు. నాయకులు నిర్మాణాత్మకమైన, ఆశీర్వాదకరమైన, సేవ చేసే స్వాతంత్ర్యాన్ని ఊహించారు. అలాగే, క్రీస్తు మనల్ని కేవలం ఒక దాని నుండి విడిపించడమే కాక, ఒక ఉన్నతమైన ఉద్దేశం కోసం విడిపిస్తున్నాడు.

స్వాతంత్ర్య దినోత్సవం క్రీస్తు మన కోసం సాధించిన మరింత లోతైన, శాశ్వతమైన స్వాతంత్ర్యాన్ని మనకు గుర్తు చేస్తుంది.

## క్రీస్తులో మనం పొందే స్వాతంత్ర్యం ఏమిటి?

### 1. బానిసత్వం నుండి స్వాతంత్ర్యం

***'కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేస్తే మీరు నిశ్చయముగా స్వతంత్రులై యుందురు.'*** యోహాను 8.36

భౌతిక స్వాతంత్ర్యం ఒక దేశాన్ని రాజకీయ అణచివేత నుండి విడిపించింది. కానీ క్రీస్తు ఇచ్చే స్వాతంత్ర్యం మానవాళిని ఆధ్యాత్మిక బానిసత్వం నుండి విడిపిస్తుంది. పాపం అనేది ఒక నిరంకుశ పాలకుడు. అది బానిసగా చేస్తుంది, శాసిస్తుంది చివరికి నాశనం చేస్తుంది. కానీ యేసు మన స్వాతంత్ర్యం కోసం బేరసారాలు చేయలేదు. ఆయన తన రక్తంతో దానిని కొనుగోలు చేశారు.

❖ లౌకిక స్వాతంత్ర్యాన్ని కోల్పోవచ్చు, కానీ క్రీస్తు ఇచ్చే స్వాతంత్ర్యం కదల్చలేనిది.

❖ లౌకిక స్వాతంత్ర్యానికి ముప్పు రావచ్చు, కానీ క్రీస్తు ఇచ్చే స్వాతంత్ర్యం శాశ్వతమైనది.

క్రీస్తులో, మీరు ఇకపై మీ గతం ద్వారా నిర్వచించబడరు, మీ వైఫల్యాలచే బంధించబడరు లేదా అపరాధభావంతో బంధీలు కారు. మీరు నిజంగా స్వతంత్రులు.

### 2. ఒక ఉన్నతమైన ఉద్దేశం కోసం స్వాతంత్ర్యం

***'సహోదరులారా, మీరు స్వాతంత్ర్యమునకు పిలువబడితిరి... అయితే ఆ స్వాతంత్ర్యమును శరీరభావమునకు ఏమాత్రమును అవకాశముగా చేయక, ప్రేమకలిగి ఒకరికొకరు దాసులుగా ఉండుడి.'*** గలతీయులకు 5:13

❖ ఆయన మనల్ని గాఢంగా ప్రేమించడానికి విడిపిస్తున్నాడు.

❖ ఆయన మనల్ని త్యాగపూరితంగా సేవ చేయడానికి విడిపిస్తున్నాడు.

❖ ఆయన మనల్ని తన రాజ్యం కోసం ధైర్యంగా జీవించడానికి విడిపిస్తున్నాడు.

క్రీస్తులో స్వాతంత్ర్యం అంటే మనకిష్టం వచ్చినట్లు జీవించడానికి అనుమతి కాదు. దేవుడు మనల్ని ఎలా రూపకల్పన చేశాడో అలా జీవించే శక్తి.

### 3. బాధ్యతతో కూడిన స్వాతంత్ర్యం

***'స్వతంత్రులై యుండియు... దేవునికి దాసులమై యున్నట్టుగా నడుచుకొనుడి.'*** (1 పేతురు 2.16)

స్వాతంత్ర్యం ఎల్లప్పుడూ బాధ్యతను కలిగి ఉంటుంది. ఒక దేశ పౌరులు తమ స్వేచ్ఛను వివేకంతో ఉపయోగించాలి. పరలోక పౌరులు తమ ఆధ్యాత్మిక స్వేచ్ఛను నమ్మకత్వంతో నిర్వహించాలి.

❖ మనం స్వతంత్రులమే, కానీ గమ్యం లేనివారం కాదు.

❖ మనం స్వతంత్రులమే, కానీ స్వయంప్రతిపత్తి (దేవుడు లేకుండా జీవించే) గలవారం కాదు.

❖ మనం స్వతంత్రులమే, కానీ మన స్వంతదారులు కాదు.

క్రీస్తు ఇచ్చే స్వాతంత్ర్యం ఆయన ప్రతినిధులుగా... పరిశుద్ధంగా, నమ్రతగా, ధైర్యంగా, అంకితభావంతో జీవించమని మనల్ని పిలుస్తోంది.

### 4. ఆరాధనకు నడిపించే స్వాతంత్ర్యం

'యెహోవా తమకు దేవుడుగాగల జనులు ధన్యులు.' (కీర్తనలు 33.12)






స్వాతంత్ర్య దినోత్సవం అనేది వేడుక, బాణాసంచా, కలయికలు, కృతజ్ఞతలకు సంబంధించిన రోజు. కానీ విశ్వాసులకు ఇది ఆరాధించే రోజు కూడా.

- లౌకిక స్వాతంత్ర్యం అనే ఆశీర్వాదం కోసం మనం దేవునికి కృతజ్ఞతలు తెలుపుతాము.
- ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం అనే అద్భుతం కోసం మనం దేవుణ్ణి స్తుతిస్తాము.
- స్వేచ్ఛకు నిజమైన మూలకారకుడైన దేవుణ్ణి మనం ఘనపరుస్తాము.

ప్రతి బాణాసంచా వెలుగు క్రీస్తు సాధించిన విజయాన్ని గుర్తుచేస్తుంది. ఎగిరే ప్రతి జెండా మనపై ఉన్న ఆయన ప్రేమ అనే ధ్వజాన్ని గుర్తుచేస్తుంది. ప్రతి వేడుక రక్షణ ఆనందాన్ని గుర్తుచేస్తుంది.

**5. కాపాడుకోవాల్సిన స్వాతంత్ర్యం:** బానిసత్వానికి తిరిగి వెళ్లవద్దని క్రీస్తు హెచ్చరిక

***'ఆ స్వాతంత్ర్యమును శరీరభావమునకు ఏమాత్రమును అవకాశముగా చేయకుడి.'*** (గలతీయులకు 5.13)

స్వాతంత్ర్యం దుర్వినియోగం అయితే మళ్లీ బానిసత్వంగా మారుతుంది. అలసత్వం వల్ల ఒక దేశం తన స్వేచ్ఛను కోల్పోవచ్చు. రాజీపడటం ద్వారా ఒక విశ్వాసి తన ఆనందాన్ని కోల్పోవచ్చు.

**మన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి**

క్రీస్తు మన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని పిలుస్తున్నాడు

- పాపం యొక్క ఆకర్షణను ఎదిరించడానికి,
- అపవాది అబద్ధాలను తిరస్కరించడానికి,
- ఒకప్పుడు తొడిగిన సంకెళ్లను తిరస్కరించడానికి.

మనం స్వతంత్రులం కాబట్టి మనం స్వతంత్రుల్లాగే జీవించాలి! స్వతంత్రులుగా జీవించడం

మీరు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు, మీ హృదయంలో అంతకంటే గొప్ప ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని జరుపుకోనివ్వండి. బాణాసంచా దేవుని కృప యొక్క అపారమైన శక్తిని గుర్తుచేయనివ్వండి. జెండా మీరు ఏ రాజ్యానికి చెందినవారో గుర్తు చేయనివ్వండి. లౌకిక స్వాతంత్ర్యం మీ రక్షణ యొక్క నిజమైన స్వాతంత్ర్యాన్ని గుర్తు చేయనివ్వండి.

**నిజంగా స్వతంత్ర వ్యక్తిగా జీవించండి**

- పాపం పట్టు నుండి విడుదల పొంది
- ధైర్యంగా ప్రేమించడానికి విడుదల పొంది
- సంతోషంగా సేవ చేయడానికి విడుదల పొంది
- పూర్ణహృదయంతో ఆరాధించడానికి విడుదల పొంది
- దేవుడు మీ జీవితంలో ఉంచిన ఉద్దేశంలో నడవడానికి విడుదల పొంది

ఎందుకంటే క్రీస్తు మిమ్మల్ని స్వతంత్రులుగా చేశాడు. మీరు నిశ్చయముగా స్వతంత్రులు!






డా॥ దేవ దండల గారి రచనలలో నుండి మరో రెండు కొత్త పుస్తకములు వెలువడినవి.
1. పరలోక ప్రార్థన 2. యేసు రక్తములోని 7 ఆశీర్వాదాలు
ఈ రెండు పుస్తకముల ద్వారా వాక్యములోని మరిన్ని లోతైన విషయాలను ధ్యానించడానికి వీలుగా వుంటుంది.
ఒక్కొక్క పుస్తకం వెల రు. 100/- పోస్టల్ ఛార్జీలు అదనం

మీ ఆధ్యాత్మికాభివృద్ధికి ఉపకరించే పుస్తకములు

ఇంకా ఆచార్య ఆరార్కే మూర్తి గారి అద్భుతమైన సాక్ష్యం పుస్తకం 'నేను - నా ప్రభువు' కూడా మీకు అందుబాటులో వుంది.
వెల పోస్టల్ ఛార్జీలతో కలిపి రు. 60/-


ప్రక్కన ఇవ్వబడిన QR Code ని స్కాన్ చేసి డబ్బులు సులభముగా పంపి మీకు కావలసిన పుస్తకములు తెప్పించుకోవచ్చు.

వివరాలకు
ఫోన్: 9490113300



## చిన్నారి స్పందన

# మన ప్రార్థనలకు ఫలితం



**జాన్సన్** ఓ పాతికేళ్ళ యువకుడు. ఓ సక్సెస్‌ఫుల్ బిజినెస్ మ్యాన్. దీనంతటికీ కారణం దేవుని కృప, తాను అనుదినం క్రమం తప్పకుండా దేవుని సన్నిధిలో చేసే ప్రార్థన. కానీ తాను ఎప్పుడూ చిన్నతనంలో తన అమ్మమ్మ చెప్పే మాటలను గుర్తుచేసుకునేవాడు:

"నాయనా! ప్రార్థనను చివరి నిమిషం వరకు ఆలస్యం చేయకూడదు." ఆమె వయసు 70 ఏళ్లు ఉన్నా, ప్రతిరోజు వేకువజామునే సమయానికి లేచి ప్రార్థన చేసేది. కానీ జాన్సన్ మాత్రం తన బద్ధకాన్ని జయించలేక, ప్రార్థన సమయం ముగిసిపోయే చివరి 15 నిమిషాల్లో హడావుడిగా ప్రార్థించి ముగించేవాడు.

ఒకరోజు సాయంత్రం కూడా అలానే చివరి నిమిషంలో హడావుడిగా ప్రార్థన చేస్తూ వుండగా అలసట వల్ల అలాగే నిద్రలోకెళ్ళాడు....

అకస్మాత్తుగా అతనికి ఏదో గందరగోళం వినపడి మెలకువ వచ్చింది. చుట్టూ చూస్తే భయంకరమైన గుంపు. అది న్యాయ తీర్పు దినం! అతడు భయంతో వణికిపోయాడు. అంతలో అతని పేరు "జాన్సన్!" పిలిచారు. దేవదూతలు అతనిని తీర్పు చెప్పే స్థలానికి తీసుకెళ్లారు. అతని జీవితంలో చేసిన మంచి, చెడు పనుల లెక్కలు తీశారు.

చివరకు అతనికి నరకశిక్ష పడిందని దేవదూతలు ప్రకటించారు. అతడు ఏడుస్తూ, "నేను ఇతరులకు సహాయం చేశాను, మంచి పనులే చేశాను, ఎవరనీ బాధపెట్టలేదు. నన్ను నరకానికి ఎలా పంపుతారు?" అని కేకలు వేశాడు. కానీ దేవదూతలు అతనిని నరకం యొక్క మండుతున్న అగ్నిగుండం వైపు తీసుకెళ్లారు.

అతడు అగ్నిగుండం అంచున నిలబడి, "ప్రభువా! నా ప్రార్థనలు ఏమయ్యాయి? నన్ను కాపాడవా?" అని చివరిసారిగా గట్టిగా అరిచాడు. అకస్మాత్తుగా ఒక వ్యక్తి అతని చేయి పట్టుకుని ప్రేమగా దగ్గరకు తీసుకున్నాడు.


అప్పుడు జాన్సన్ ఆశ్చర్యంతో, "నువ్వు ఎవరివి? నన్ను కాపాడటానికి ఇంత ఆలస్యం చేశావేంటి? నేను అగ్నిలో పడిపోయేవాడిని కదా!" అని అడిగాడు.

అందుకా వ్యక్తి నవ్వి, "నేనే నీ ప్రార్థనను. నువ్వు ఎప్పుడూ నన్ను చివరి నిమిషంలోనే చేశావు, అది మరిచిపోయావా?" అన్నాడు.

అంతలోనే జాన్సన్‌కు మెలకువ వచ్చింది. అతడు తల పైకెత్తి చూచాడు. ప్రక్కన చూస్తే అమ్మమ్మ వుంది. "అయ్య బాబోయ్! ఇదంతా కలా? ఎంత భయపడి చచ్చానో," అని అనున్నాడు.

ప్రార్థన అయిన వెంటనే జాన్సన్ తన కల గురించి చెప్పగా, "బాబూ! ఈ కల నీకొక హెచ్చరిక. కాబట్టి దేవుని సన్నిధిని, ప్రార్థనను ఎప్పుడూ నిర్లక్ష్యం చెయ్యకూడదు నాయనా." అని అమ్మమ్మ ప్రేమగా మందలించింది.

అప్పటి నుండి జాన్సన్ ఎనాడూ ప్రార్థన సమయాన్ని నిర్లక్ష్యం చేయలేదు. ఎప్పుడైనా తనకు అలా చేద్దామని అనిపించినా ఆ కల తనకు గుర్తు వచ్చి తనను సరిచేస్తూనే వుంటుంది.




Genesis 8:15–22 & Genesis 9:8–17

The flood waters had receded, and Noah finally stepped out of the ark. The old world was gone, and everything around him was vast, empty, and silent. Instead of worrying about his immediate survival, building a shelter, or securing food, Noah did something extraordinary—he turned his focus entirely toward God. Noah's worship was not a mere routine ritual; it was a profound act of sacrificial devotion that opened heaven and established a new covenant with God.

## I. Priority in Worship (Genesis 8:20a)

Noah's first impulse upon stepping onto dry ground was not personal preservation, but divine adoration. Before building a home for himself, he built an altar to the Lord.

*'Then Noah built an altar to the Lord and took some of every clean animal and some of every clean bird and offered burnt offerings on the altar.'* (Genesis 8:20)

- **Bible Cross-Reference:** "But seek first the kingdom of God and his righteousness, and all these things will be added to you." (Matthew 6:33)
- **Sermon Illustration:** Just as the foundation of a building determines its stability, worship determines the strength of our life's foundation. If the foundation is missing or flawed, the structure cannot stand. A life that fails to give God the first place will eventually collapse when storms arise.
- **Life Application:** Do you give God the absolute first place in your daily routine, your decisions, and your accomplishments? Begin your day and every new chapter of your life by building an altar of worship to God.

## II. Sacrifice in Worship (Genesis 8:20b)

Consider the circumstance: the animals on the ark were the only living creatures left on earth. Offering clean animals meant reducing a very limited population. Yet, Noah chose to offer a costly sacrifice rather than a convenient one.

*"Noah took of every clean animal and of every clean bird and offered burnt offerings on the altar."* (Genesis 8:20)

- **Bible Cross-Reference:** "I appeal to you therefore, brothers, by the mercies of God, to present your bodies as a living sacrifice, holy and acceptable to God, which is your spiritual worship." (Romans 12:1)
- **Sermon Illustration:** Abel offered the best of his flock and pleased God; King David refused to offer to the Lord that which cost him nothing (2 Samuel 24:24). True worship is measured not by what we give, but by the heart of sacrifice behind the giving. Worship without sacrifice lacks spiritual depth.
- **Life Application:** Are you offering God your leftover time, energy, and resources, or are you giving Him your very best? True worship costs us something—our pride, our time, and our self-will.

## III. The Soothing Aroma of Worship (Genesis 8:21)

God did not merely look at the physical burnt offering; He looked at the heart of gratitude behind it. True worship touches the heart of God, turns away judgment, and invites divine mercy.

*'And when the Lord smelled the pleasing aroma, the Lord said in his heart, 'I will never again curse the ground because of man, for the intention of man's heart is evil from his youth.'* (Genesis 8:21)

• **Bible Cross-Reference:** "Through him then let us continually offer up a sacrifice of praise to God, that is, the fruit of lips that acknowledge his name." (Hebrews 13:15)

• **Sermon Illustration:** A loving father is not moved by the monetary value of a simple gift from his young child, but by the love and devotion behind it. Similarly, our humble, sincere worship rises to heaven as a sweet-smelling savor that brings delight to our Heavenly Father.

• **Life Application:** Is your life and worship a sweet fragrance to God? When we live in obedience and praise Him amidst trials, our worship becomes a pleasing aroma in heaven.

## IV. Typology: The Ark as a Shadow of Christ (1 Peter 3:20–21)

Noah's altar and deliverance point directly to the Gospel. The Ark carried Noah safely through the wrath of the flood, serving as an Old Testament picture of Jesus Christ and the Cross.

*'...when God's patience waited in the days of Noah, while the ark was being prepared, in which a few, that is, eight persons, were brought safely through water. Baptism, which corresponds to this, now saves you...'* (1 Peter 3:20–21)

• **Sermon Illustration:** When a forest fire rages, the safest place to stand is on the ground that has already been burned, because the fire cannot burn the same area twice. The wrath of God against sin fell upon Jesus Christ on the Cross. Those who are hidden inside Christ—our eternal Ark—are completely safe from the coming judgment.

• **Life Application:** Are you securely inside the "Ark of Salvation" (Jesus Christ)? Salvation is found in no one else; outside the Ark, no amount of human effort can save us from judgment.

## V. The Covenant of the Rainbow (Genesis 9:12–15)

Noah's worship led directly to a divine covenant. God placed the rainbow in the sky as a perpetual sign of His mercy, promising never again to destroy the earth with a flood.

*'And God said, 'This is the sign of the covenant that I make between me and you and every living creature... I have set my bow in the cloud, and it shall be a sign of the covenant between me and the earth.'* (Genesis 9:12–13)

*'For the mountains may depart and the hills be removed, but my steadfast love shall not depart from you, and my covenant of peace shall not be removed, says the Lord, who has compassion on you.'* (Isaiah 54:10)

• **Life Application:**

Whenever you face dark clouds in life, remember God's rainbow of promise. Depth in worship connects us to God's unchanging promises and gives us confidence in His unwavering faithfulness.

## Conclusion & Prayer

Noah's deep worship opened a brand new chapter for humanity. When we prioritize God, offer sacrificial praise, and trust in the finished work of Christ, God establishes His peace and covenant over our lives.

## Closing Prayer:

Lord God, teach us to worship You with the same depth, priority, and sacrifice as Noah did. May our lives be a pleasing aroma to You. Thank You for hiding us in Jesus Christ, our eternal Ark of safety, and for keeping Your covenant of peace over our families. In Jesus' precious name, Amen.




1. అనిత (తిరుచూర్) – కేన్సర్ నుండి స్వస్థత కోసం
2. జగదీష్ (పులివెందుల) – ఉద్యోగం కోసం
3. హన్నా (హైదరాబాద్) – ఆరోగ్యం కోసం
4. సూర్య నారాయణరావు (మచిలీపట్నం) – ఆరోగ్యం కోసం
5. భారతీ దేవప్రియం (కడప) – కుటుంబ క్షేమాభివృద్ధి కోసం
6. సురేష్ (మార్కాపురం) – మారుమనస్సు కోసం
7. ఎలీషమ్మ (విజయవాడ) – కుమారుని వివాహం కోసం
8. ప్రణీత్ (కర్నూల్) – బ్యాంక్ పరీక్షల్లో జయం, ఉద్యోగం కోసం
9. రంగారావు (తిప్పనగుంట) – మారుమనస్సు కోసం
10. ప్రకాశ్ (కోసూరు) – నరాలు, కండరాల బలహీనత, సంపూర్ణ ఆరోగ్యం కోసం
11. పద్మ (కర్నూల్) – సయాటికా నుండి సంపూర్ణ స్వస్థత కోసం
12. బేబి (పాములపాడు) – ఎడమ కాలు, కిడ్నీ, హార్ట్ సమస్యల నుండి స్వస్థత కోసం
13. అబ్రాహాము (పాములపాడు) – పక్షవాతం నుండి స్వస్థత కోసం
14. సుబ్రహ్మణ్యం (విజయవాడ) – రక్షణ కోసం
15. జెకర్యా (నల్గొండ) – కిడ్నీ ప్రాబ్లమ్, కాలు ఫ్రాక్చర్, సంపూర్ణ స్వస్థత కోసం
16. కీర్తి (హైదరాబాద్) – గర్భఫలం కోసం
17. సురేంద్ర (కొల్లూరు) – కిడ్నీ ప్రాబ్లం, స్వస్థత కోసం
18. వికాస్ (తిప్పనగుంట) – క్రీడా రంగంలో జయం కోసం
19. స్వాతి (హైదరాబాద్) – వివాహం కోసం
20. అబ్రాహామ్ (విజయవాడ) – కాలు ఫ్రాక్చర్, స్వస్థత కోసం
21. సాంబశివరావు (విజయవాడ) – మోకాళ్ల నొప్పుల నుండి స్వస్థత కోసం
22. ఎస్తేరమ్మ (విజయవాడ) – పోషణ, ఆరోగ్యం కోసం
23. విజయ్‌కుమార్ (విజయవాడ) – మారుమనస్సు, రక్షణ కోసం
24. ఒలీవియా (విజయవాడ) – సంపూర్ణ కోసం
25. త్రివేద్ (విజయవాడ) – మారుమనస్సు, రక్షణ కోసం
26. వెంటక రమణ (హైదరాబాద్) – వివాహం కోసం
27. సుధ (వేపలసింగారం) – ఆరోగ్యం కోసం
28. నాగేశ్వరరావు (విజయవాడ) – కంటి ఆపరేషన్ అయ్యింది, సంపూర్ణ స్వస్థత కోసం
29. బుజ్జమ్మ (హనుమాన్ జంక్షన్) – ఆరోగ్యం కోసం
30. నాగేశ్వరమ్మ (ఉంగుటూరు) – కేన్సర్ నుండి స్వస్థత కోసం

## మే గళ్ళనుడికట్టు సమాధానాలు

**అడ్డం:** 1.వివాహోత్సవ 4.తాత్పరము 6.సింహము 7.చర్మము 8.దాస్యము 10.కాచుకొనుము 12.దుకుర్తవ (వర్తకుడు) 14.నురుగు 15.లిఖితము 17.స్మరింప 19.సమర్థుడు 21.చెట్టువలె 23.పాద 24.సొంత 26.నున్నని 27.నయమాను

**నిలువు:** 1.విమోచకుడు 2.హోమము 3.వసించుచు 4.తాము 5.రహస్య 8.దాచును 9.మునుగు 10.కావలి 11.కొలత 16.ముసలితన 18.పట్టు 20.దుజో (జోడు) 22.వలని 25.తోమా

**విజేతల పేర్లు** – అనంతపురం: ప్రసాద్ పాల్, జయమ్మ లాబాను, ప్రసన్న, మనోరంజితమ్మ, విమలా సుఖేశిని, రత్నా రాబర్ట్, సరోజిని, మనోహరమ్మ చిత్తూరు: మేరీ పుష్పవేణి, విజయ కుమారి, సూసన్ దేవకుమారి తూ.గో.జిల్లా : మెరీ లారెన్స్, సత్యవతి రాజ్ హైదరాబాద్: మెర్సీ ప్రభావతి కృష్ణా: ఎస్తేరమ్మ కర్నూల్: రత్నమయ్య, రఘు రామయ్య, దేవమణి, జయమణి, శ్యామలాదేవి, రాజలీల, ప్రసన్న సతీష్, జేన్ ఆనందరావు విజయవాడ: మేరీ విశ్రాంతమ్మ నెల్లూరు: హిల్డా మార్గరేట్, జీవన్ ప్రకాశం: భారతీ ఆండ్రూస్, స్వర్ణలత, స్తోత్రవాణి, దయారత్నం, యెహోషువ, సరళమ్మ, ఫ్లొరెన్సమ్మ ప.గో.జిల్లా: విజయ నిస్సీ, జెమీమా సూసన్ కడప: రాజబాబు, పద్మావతి, శారా సుగుణమ్మ, మనోరంజితమ్మ, భారతీ ఆండ్రూస్, స్వర్ణలత సుందరం, హేమలత, భారతీ దేవప్రియం విశాఖ: సత్యనారాయణ వరంగల్: శోభారాణి, కెంపు రత్నకుమారి, దీనా క్రిస్టఫర్

## జూన్ గళ్ళనుడికట్టు సమాధానాలు

**అడ్డం:** 1.అనంత జ్ఞాని 6.పట్టు 7.విమోచకుడు 8.తీర్పు 9.సముఖము 11.అలసిన 12.గుప్పిలిని 14.వినును 15.నమ్మకము 18.విశ్వాసము 19.నిత్యజీవము 22.గాయు

**నిలువు:** 1.అద్వితీయుడగు 2.తట్టు 3.జ్ఞాపకము 4.వచనములను 5.వేడుకొనినవి 7.విధము 9.సడలిన 10.ఖడ్గ 11.అను 13.నిమ్మళముగా 14.విముక్తిని 16.విలువ 17.పవిత్ర 20.సత్య 21.ముద్దు

**విజేతల పేర్లు** – అనంతపురం: ప్రసాద్ పాల్, జయమ్మ లాబాను, ప్రసన్న, మనోరంజితమ్మ, విమలా సుఖేశిని, రత్నా రాబర్ట్, సరోజిని, మనోహరమ్మ చిత్తూరు: మేరీ పుష్పవేణి, విజయ కుమారి, సూసన్ దేవకుమారి తూ.గో.జిల్లా : మెరీ లారెన్స్, సత్యవతి రాజ్ హైదరాబాద్: మెర్సీ ప్రభావతి కృష్ణా: ఎస్తేరమ్మ కర్నూల్: రత్నమయ్య, రఘు రామయ్య, దేవమణి, జయమణి, శ్యామలాదేవి, రాజలీల, ప్రసన్న సతీష్, జేన్ ఆనందరావు విజయవాడ: మేరీ విశ్రాంతమ్మ నెల్లూరు: హిల్డా మార్గరేట్, జీవన్ ప్రకాశం: భారతీ ఆండ్రూస్, స్వర్ణలత, స్తోత్రవాణి, దయారత్నం, యెహోషువ, సరళమ్మ, ఫ్లొరెన్సమ్మ ప.గో.జిల్లా: విజయ నిస్సీ, జెమీమా సూసన్ కడప: రాజబాబు, పద్మావతి, శారా సుగుణమ్మ, మనోరంజితమ్మ, భారతీ ఆండ్రూస్, స్వర్ణలత సుందరం, హేమలత, భారతీ దేవప్రియం విశాఖ: సత్యనారాయణ వరంగల్: శోభారాణి, కెంపు రత్నకుమారి, దీనా క్రిస్టఫర్



# Kids Corner



## BIBLE STORY PUZZLE



1. Noah built the ☐☐☐ as God commanded.
2. It rained for ☐☐☐☐☐ days and nights.
3. Noah sent a ☐☐☐☐ after the flood.
4. The rainbow is a ☐☐☐☐ of God's promise.

## COLORING TIME

**Jesus Blessing the Little Children** ♥



## BIBLE QUIZ

Circle the correct answer.

1. Who built the ark?



A. Moses
B. Noah
C. David

2. How many days did it rain during the flood?



A. 20
B. 30
C. 40

3. Who was swallowed by a big fish?



A. Joseph
B. Jonah
C. Jacob

4. Who defeated Goliath?



A. Saul
B. David
C. Samson

5. How many loaves and fish did Jesus use to feed the 5,000 people?



A. 2 loaves, 1 fish
B. 5 loaves, 2 fish
C. 5 loaves, 5 fish

## SPOT THE DIFFERENCE

Find 5 differences between the two pictures.







## అడ్డం :


1. ప్రభువునందు పిలువబడిన దాసుడు ప్రభువువలన - - - - పొందినవాడు. (1 కొరింథీ)
3. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు - - - - - కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు. (ఎఫెసీ)
6. జెరుబ్బాబెలు చేతులు ఈ మందిరపు పునాది వేసియున్నవి, అతని చేతులు - - - - , (జెకర్యా)
8. అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు - - - - - పొందును.
10. అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. - - - మును ఇకను లేదు. (ప్రకటన)
11. జీవమునకు పోవు ద్వారము - - - ను ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే.
12. ఇశ్రాయేలూ, నీ భాగ్యమెంత గొప్పది యెహోవా రక్షించిన నిన్ను - - - వాడెవడు? (ద్వితీ)
14. మీరు దానిని తినవలసిన విధమేదనగా, మీ నడుము కట్టుకొని మీ చెప్పులు తొడుగుకొని మీ కఱ్ఱలు చేత పట్టుకొని, - - - - చు దాని తినవలెను; అది యెహో వాకు పస్కాబలి. (నిర్గమ)
15. నా మనస్సు నిలిపి, జ్ఞానాభ్యాసమును వెఱ్ఱితనమును - - హీనతను తెలిసికొనుటకు ప్రయత్నించితిని; (ప్రసంగి)
17. అప్పుడు నేనుప్రభువా, నీవు ఎవడవని అడుగగా ప్రభువు నేనునీవు హింసించుచున్న - - - .
19. యేసు తమ కాజ్ఞాపించిన ప్రకారము శిష్యులు చేసి - - - సిద్ధపరచిరి. (మత్తయి)
20. యెహోవా ఉత్తముడని - - చూచి తెలిసికొనుడి ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు.
22. భాషతో మాటలాడువాడు - - - చెప్పు శక్తికలుగుటకై ప్రార్థన చేయవలెను.
23. కృపాసత్యములు కలిసికొనినవి నీతి సమాధానములు ఒకదానినొకటి - - పెట్టు కొనినవి.
25. యెహోవా మహోన్నతుడైనను ఆయన దీనులను - - పెట్టును.
26. ఇదిగో ప్రభువు దూత అతనిదగ్గర నిలిచెను; అతడుండిన గదిలో వెలుగు ప్రకాశించెను. దూత పేతురు - - - తట్టి త్వరగా లెమ్మని చెప్పి అతని లేపగా సంకెళ్లు అతని చేతులనుండి ఊడిపడెను.
27. హెబ్రూ అక్షరాలలో పంచమాక్షరం -.

## నిలువు :

1. వీరందరు రక్షణయను - - - పొందబోవు వారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా? (హెబ్రీ)
2. ... మీ కుటుంబములకు ఆశీర్వాదము కలుగునట్లు మీరు ముందుగా పిసికిన పిండి - - - యాజకులకియ్యవలెను.
3. జ్ఞానుల చెవి తెలివిని వెదకును - - - - గల మనస్సు తెలివిని సంపాదించును.
4. 'విలువ తక్కువ' అనే మాటను - - - అని కూడా అంటారు.
5. మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడునట్లు యెహోవా మోషేతో - - - - గా మాటలాడుచుండెను.

## ఆగస్టు గళ్ళనుడికట్టు

కూర్పు : శ్రీమతి జ్యోతి పాల్



**సూచనలు :**

1. స్పందనలో ప్రింట్ చేసిన ఆగస్టు 2026 గళ్ళనుడికట్టు పూర్తి చేసి కట్ చేసి మాకు పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తి చేసిన ఆగస్టు 2026 గళ్లనుడికట్టు మాకు వచ్చే నెల అనగా (సెప్టెంబర్ 2026 లోపు) మాకందేటట్లు పంపాలి.

పూర్తి చేసి పంపినవారి పేరు : ..............................................

స్పందన కోడ్ నెంబరు : ..............................................

ఊరి పేరు : ..............................................

7. సోమరి వేటాడినను పట్టుకొనడు - - - గా నుండుట గొప్ప భాగ్యము.
9. ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు - - - - .
10. - - - - స్త్రీ ఒకతె నీళ్ళు చేదుకొనుటకు అక్కడికి రాగా యేసు నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను.
11. అన్యజనుల యెదుటను రాజుల యెదుటను - - - - - - యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు
13. ఆయన భూలోకమునకు ఆదిసంభూతుని మరల రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయనకు - - - - - చేయవలెనని చెప్పుచున్నాడు. (హెబ్రీ)
16. దీనిని - - వాడు చావ కుండునట్లు పరలోకమునుండి దిగివచ్చిన ఆహారమిదే. (యోహాను 6.50)
18. వాటి జలములు ఘోషించుచు - - - కట్టినను ఆ పొంగునకు పర్వతములు కదలినను మనము భయపడము.(సెలా.)
21. మీరు నాకు మొఱ్ఱపెట్టుదురేని మీరు నాకు - - - చేయుచు వత్తురేని నేను మీ మనవి ఆలకింతును.
22. మిర్యాము మోషేకు ఏమవుతుంది? - - .
24. - - లు లేని చోట గాదెయందు ధాన్యముండదు. (తలక్రిందులుగా వ్రాయుము)

**గమనిక : 6 నెలలు వరుసగా పాల్గొని కరెక్ట్ జవాబులతో గళ్ళనుడికట్టు చేసి పంపిన విజేతలకు ప్రత్యేక బహుమతి ఇవ్వబడును. అంతేకాకుండా మీ పేరు మీ ఫోటో స్పందనలో ప్రచురించబడును**

వాక్య సందేశంతో
ఆత్మీయ పరిచర్య



మీ జీవితాలకు ఆశీర్వాదం కలిగించే
ఆత్మీయ వర్తమానాలు

# డా॥ దేవ గారి సందేశాలు

దేవుని వాక్యము... ఆశాకిరణము... ఆశీర్వాదము

వేలాదిమంది ప్రజలకు ఆధ్యాత్మిక ఆశీర్వాదాలు కలిగించి
ఆత్మ రక్షణ, శాంతి, సంతోషం, సమాధానం, సౌభాగ్యం
ప్రసాదించే దేవుని వాక్య సందేశాలు.
ఎంతో వ్యయప్రయాసలతో కూడిన టీ.వి పరిచర్యల కోసం
నిత్యమూ ప్రార్థించండి. ఆర్థికంగా సహకరించండి.

ప్రతి రోజు
ఉ॥ 5:30 గం.లకు
(ఆదివారం, గురువారం తప్ప)
శుభవార్త టివిలో

ప్రతి రోజు
గురు, శుక్ర, శనివారాలు
సా॥ 8:00 గం.లకు
ప్రార్థన టివిలో

స్పందన
మీ ప్రియతమ ఛానల్ లో
ప్రసారము

51-4-12, పాత ఇయస్ఐ హాస్పిటల్ రోడ్, గుణదల, విజయవాడ 520004 | 94901 13300, 7416 111 777

పేద & అనాధ పిల్లల కోసం

# లిటిల్ ఏంజెల్ హోమ్

## (LITTLE ANGEL HOME)

LITTLE ANGEL HOME

ఆశ్రయం - ఆహారం - విద్య - ప్రేమ - భవిష్యత్తు

"చిన్న బిడ్డలను నాయొద్దకు రానియ్యుడి,...
దేవుని రాజ్యము ఈలాటివారిదే!
మార్కు 10.14"



అనాధలకు ఆదరణ...
పేద పిల్లలకు విద్యాబలం...
సేవే మా లక్ష్యం - ప్రేమే మా మార్గం

విద్య నేర్పడం | ఆహారం అందించడం | ప్రేమ పంచడం

Scan QR Code

51-4-12, పాత ఇ.యస్.ఐ. హాస్పిటల్ రోడ్,
గుణదల, విజయవాడ 520004
9490113300
మీ ప్రార్థనలు, ప్రోత్సాహం, సహకారం
మాకు అమూల్యమైన బలం

# స్పందన బైండింగ్ బుక్స్ మీ కోసం సిద్ధం!

అనేకులు గత సంవత్సరాలలో స్పందన మాసపత్రికలో ప్రచురించిన శ్రేష్ఠమైన ప్రసంగాలను, ధ్యానాంశాలను, నచ్చిన శీర్షికలను ఎంతో అపురూపంగా దాచుకుంటారు. నూతనంగా చేరిన చందాదారులు మునుపటి సంచికల కోసం అడుగుతున్నారు. ఇటువంటి వారందరి ఆసక్తిని బట్టి గత సంవత్సరాలలో ప్రచురించిన స్పందన మాసపత్రికలను సంవత్సరాల వారిగా, ప్రతి సం॥లో 12 మాసపత్రికలను ఒక పుస్తకముగా బైండింగ్ చేయించి సిద్ధపరిచాము. ఇప్పుడు 2025 సం॥ బైండింగ్ బుక్ సిద్ధముగా వున్నవి. మీ ఆధ్యాత్మిక జీవితాలకు ఎంతగానో ఉపయోగపడే ఈ పుస్తకము కావలసిన వారు రు. 500/- చెల్లించి రిజిస్టర్ పోస్ట్‌లో పొందగలరు.

గమనిక - పోస్టల్ ఛార్జీల కోసం అదనంగా రు. 50/- చెల్లించవలెను.



మా అడ్రస్ - స్పందన
డోర్ నం. 51-4-12, ఇయస్సై హాస్పిటల్ రోడ్,
గుణదల, విజయవాడ - 520004.
ఫోన్ : 94 90 11 33 00

Scan QR Code

## సేవియర్స్ హార్ట్‌బీట్ & స్పందన పరిచర్యలకు మీరు అందించే చేయూత!

# దీనులైన వారిని ఆదుకొనే మంచి అవకాశం!

**80G** సెక్షన్ ప్రకారం ఆదాయపు పన్ను రాయితీ పొందండి!




అనాథ - పేద పిల్లలకు విద్యలో సహకారం, వృద్ధులయిన విధవరాండ్రకు చేయూతనిస్తూ
నిరాశ్రయులైన దిక్కులేని వారికి ఆహారం, లెప్రసీ కాలనీ వారికి సహాయం,
ప్రేయర్ హాల్స్ లేనిచోట్ల మందిరాల నిర్మాణం, నిస్సహాయులైన దైవసేవకులకు సహాయం
ఇలా పలువిధాలుగా కొనసాగిస్తున్న ఈ పరిచర్యలలో మీరూ పాలిభాగస్థులుగా మారండి!
దేవుని ప్రేరేపణను బట్టి సహకరించండి!



వివరాలకు **73995 77999** ఫోన్ నెం. సంప్రదించండి!
మీ కానుకలను Savior's Heartbeat అను పేరు మీద తీసిన
చెక్/డిడి ద్వారా మాత్రమే

*Savior's Heartbeat* - స్పందన
51-4-12, ఇయస్ఐ హాస్పిటల్ రోడ్, గుణదల,
విజయవాడ - 520004.
అను అడ్రస్‌కు పంపండి.
ఈ మెయిల్ : saviorshb1999@gmail.com
వెబ్‌సైట్ : www.saviorsheartbeat.org



# దేవుని మహిమే లక్ష్యంగా...

# సేవలో ముందుకెళ్తున్నాం!





## మీ ప్రార్థనలు, సహకారం కొనసాగించండి!



'స్పందన' పాఠక మహాశయులకు హృదయపూర్వక వందనములు

'స్పందన' ఆధ్యాత్మిక మాసపత్రికపై మీరు చూపుతున్న అపరిమితమైన ప్రేమకు, అభిమానానికి, ఆప్యాయతకు మరియు నిరంతర ప్రార్థనలకు ప్రతి ఒక్క పాఠక దేవునికి మా ప్రత్యేకమైన వందనములు.

మన 'స్పందన' మాసపత్రికలో మన ప్రియతమ దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారి శ్రేష్టమైన సందేశాలను ప్రతి నెలా మనం తప్పకుండా చదువుకుంటున్నాము. అంత మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ్యానికి సంబంధించిన తాజా వార్తలను ఎప్పటికప్పుడు మీ ముందుకు తీసుకురావడానికి నిరంతరం ప్రయాసపడుతున్నాం.

## మా పరిచర్యలు

*'స్పందన' కేవలం ఒక పత్రిక పరిచర్యకు మాత్రమే పరిమితం కాకుండా, అనేక విధాలుగా దేవుని సేవలో ముందుకు సాగుతోంది:*



- **ప్రార్థనా మందిర పరిచర్య:** ఆత్మల రక్షణార్థం నిరంతర ప్రార్థనలు.



- అనాథలు పేద పిల్లల పరిచర్య: అభాగ్యులైన పిల్లలకు ఆదరణ, సహాయం.



- విధవరాండ్ర పరిచర్య: దిక్కులేని స్త్రీలకు చేయూత.



- ఆకలి తీర్చే పరిచర్య: దిక్కులేని వారిని వెతికి పట్టుకుని, ప్రభువైన యేసుక్రీస్తు నామములో వారికి శ్రేష్టమైన భోజనాన్ని అందించడం.



- ఒరిస్సా ఏజెన్సీ పరిచర్య: ఒరిస్సా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పటికే 12 దేవుని మందిరాలను నిర్మించి, అక్కడ ఉన్న దేవుని పిల్లలకు బహుగా సహాయపడటానికి దేవుడు తన మహా కృపను అనుగ్రహించారు.

## మా వినతి

రోజురోజుకూ పేపర్ రేట్లు, ప్రింటింగ్ వ్యయం మరియు ఇతర నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం వల్ల, ప్రస్తుతం 'స్పందన' మాసపత్రిక ఆర్థికంగా కొంత ఇబ్బందికరమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ క్లిష్ట సమయంలో పత్రిక, ఈ పరిచర్యలన్నీ నిరంతరాయంగా కొనసాగడానికి మీ ఆత్మీయ ప్రార్థనలు, ఆర్థిక సహకారం ఎంతో అవసరం. ఈ పరిచర్యలలో మీవంతు భాగస్వామ్యాన్ని అందించి, దేవుని సువార్త వ్యాప్తికి తోడ్పడాల్సిందిగా ప్రేమతో మనవి చేస్తున్నాము.

దేవుడు మిమ్మల్ని, మీ కుటుంబాలను సమృద్ధిగా దీవించి ఆశీర్వదించును గాక! ఆమేన్.



**మీ సహకారం దేవుని పని నెరవేర్చుతుంది!**

## దాతృత్వము గలవారు వర్ధిల్లుదురు

డా॥ శ్యామ్ ప్రసాద్ గారు, వారి భార్య మేరీ గ్రేస్ గారు, వారిని ప్రేమించి ఇచ్చిన బిడ్డలు జెస్లిన్, విక్టర్ వివియన్, వారి తల్లిదండ్రులు అచ్చయ్య గారు, భాగ్యమ్మ గారు



స్పందన పరిచర్యను ఎంతగానో ప్రేమించి, సహకరించే ఈ ప్రియ కుటుంబం కోసం దేవునికి స్తోత్రాలు సమర్పిస్తునాము, దేవుడు ఈ ప్రియ కుటుంబమును సమృద్ధిగా దీవించి ఆశీర్వదించును గాక!

APTEL 06101 RNI No. 32106/76, Regd. No. VJ/057/2024-26,

Date of Posting - August 1st or 2nd 2026, Date of Publishing 25th July 2026, No. of Pages - 24

From : The Editior SPANDANA MAGAZINE, P. O. BOX 819

51-4-12, Old ESI Hospital Road, Gunadala, Vijayawada - 520004, AP, INDIA. Cell: 94 90 11 33 00